Regd. No. M. 18.　　విడి ప్రతి 00-30 పై.　　శుక్రవారం 16-4-71

అమ్మబడును

నెల్లూరు నవలాకుతోటలో అతి విలువైన తమలపాకు తోటలు, ఇండ్ల స్థలములకూడ అనువైనవి.

— వివరములకు —

డాక్టర్: M. V. కృష్ణారెడ్డి,
లక్ష్మీపురము,
నెల్లూరు. 2.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43　　సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి　　సంచిక 15

16-4-71 శుక్రవారమునుండి
నెల్లూరు శ్రీ లీలామహల్ లో

బుచ్ క్యాసిడె అండ్
ద్ సణ్ డ్యాన్స్ కిడ్

4 అకాడమీ అవార్డులు పొందినది.
కుటుంబసమేతముగ చూడవలసిన
కలర్ చిత్రం.

# నాయకత్వం మార్పు విషయమై మంతనాలు?

## ఢిల్లీలో వి. బి. రాజుగారితో ఆదినారాయణరెడ్డిగారి చర్చలు?

"తెలంగాణా సమస్య అంటూ ఏమీ లేదు. రెండేళ్ళక్రితం ఉద్యోగుల ఉద్యోగాలు, అదనపు నిధులు, అభివృద్ధి వగైరాలకు సంబంధించిన వివాదాలు ఏమైనా వుంటే అవి ఈనాడులేవు" అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ఖండించడానికా అన్నట్టు తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు జె. చొక్కారావుగారు ఈ సమస్యా పరిష్కారాన్ని పూర్తిగా ప్రధానమంత్రికి వదిలి వేయాలి, తెలుగు ప్రజలందరి శ్రేయస్సుకై ఆమె ఏమైనా చర్యలు తీసుకుంటే ఆమెతో పూర్తిగా అందరూ సహకరించాలని ప్రకటించారు.

బ్రహ్మానందరెడ్డిగారు, చొక్కారావుగారు వుభయులు ఢిల్లీలో కొన్నిరోజులు గడిపి, ప్రధానమంత్రితోకూడాకలిసి తిరిగి వచ్చారు. కనుక వీరు వెలిబుచ్చిన అభిప్రాయాలకు, చేసిన ప్రకటనలకూ ప్రధానమంత్రి వైఖరి ఆధారమన్నభావం కలగడం సహజం. కాని ప్రధానమంత్రి వైఖరి బ్రహ్మానందరెడ్డిగారికొకవిధంగాను, చొక్కారావుగారికి మరో విధంగాను కనిపించిందేమో తెలియదు

ఏమైనా అసలు తెలంగాణా సమస్యంటూ లేదని ఏవరైనా అనడం దుస్సాహసంగా కనిపిస్తుంది

ఈ సమస్యా ఉనికికి, దాని పరిష్కారానికీ, ముఖ్యమంత్రి పదవిలో మార్పుకి అవినాభావ సంబంధముందని వేరే చెప్పనక్కరలేదు అందుకే బ్రహ్మానందరెడ్డిగారు తాను ఢిల్లీకి తరలిపోవడం, కేంద్ర మంత్రివర్గంలో చేరడం ప్రసక్తి లేనేలేదు, ఈ విషయమై జరుగుతున్న వూహాగానానికి ఆధారంలేదని చెప్పడం ఈ సందర్భంలో గమనార్హమైనది. అదేమైనోగాని ఈ విషయమై బ్రహ్మానందరెడ్డిగారు కాని ఆయనకు సన్నిహితులుకాని ఎంత గట్టిగా ఖండిస్తూ ప్రకటనలు చేస్తున్నారో అంత గట్టిగా ఆంధ్రప్రదేశ్ లో బ్రహ్మానందరెడ్డిగారి హయాం సమాప్తమయే రోజు అతిత్వరలోనే రామున్నదని రాజకీయ పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాజధానిలోనే కాక భారత రాజధానిలోకూడా భావిస్తున్నారు నిజానికి రాష్ట్ర శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిపించడంలో బ్రహ్మానందరెడ్డిగారు

### మా హైదరాబాదు విలేఖరి

వైఫల్యం చెందిననాటినుంచే ఈ విషయం స్పష్టపడిపోయిందంటున్నారు.

ఇలా భావించడానికి ఆధారాలు లేకపోలేదు. తెలంగాణా సమస్య పరిష్కారం కావాలి, ప్రధానమంత్రి ఇందుకు పూనుకోవాలని చొక్కారావు ప్రత్యక్షం ప్రచారం చేయడం ముఖ్యమంత్రిగారికి ఇష్టంలేదని వేరేచెప్పనక్కరలేదు పైగా చొక్కారావుగారివల్ల బ్రహ్మానందరెడ్డిగారికి అమితమైన ఆగ్రహం కలిగిందనీ, అందుకే బ్రహ్మానందరెడ్డిగారు ఆయనకు సన్నిహితులు ఐనవారు చొక్కారావుగారిని రాజకీయంగానేకాక సాంఘికంగా కూడా బహిష్కరించారని చెప్పుతున్నవుంటుంది. ఢిల్లీనుంచి తిరిగివచ్చి ఐదారు రోజులైనా చొక్కారావుగారు ఆనందనిలయానికి వెళ్లలేదు. అక్కడనుంచి పిలుపు రాలేదు. ఏమంత్రి ఇంతవరకు ఆయన్ను కలుసుకోలేదు. ఒక్కప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నరసారెడ్డిగారు మాత్రం ఆయన్ను ఒకటి రెండు సార్లు కలుసుకున్నారు.

—తరువ 12-వ పేజీలో

సూళ్లూరుపేట పంచాయతీ సమితి

# ప్రథమ మేళా

ఏప్రెల్ 28 మొదలు మే 1 తేది వరకు
సూళ్లూరుపేటలో

సూళ్ళూరుపేట పంచాయతీసమితి ప్రథమ సమ్మేళనం ఏప్రెలు 28, 29, 30; మే 1 తేదులలో సూళ్ళూరుపేటలో జరుగును. ప్రజలు వేలాదిగా విచ్చేసి మేళాను విజయవంతం చేయవలసిందిగా ప్రార్థన.

28-4-71 తేది సా. 5 గంటలకు ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

అధ్యక్షులు: శ్రీ బెజవాడ పాపిరెడ్డి ఎం. ఎల్. ఎ.

ఉపన్యాసకులు: శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి (సత్యవీడు సమితి అధ్యక్షులు),
శ్రీ పిట్ల వెంకటసుబ్బయ్య ఎం. ఎల్. ఎ.,

29-4-71 తేది సా. 5 గంటలకు

రివిన్యూమంత్రి: శ్రీ పి. తిమ్మారెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి: శ్రీ తోట రామస్వామి,
మైనర్ ఇర్రిగేషన్ మంత్రి: శ్రీ వి. పురుషోత్తమరెడ్డి గారలు పాల్గొందురు.

అధ్యక్షులు: శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి.
(ఛేర్మెన్—జిల్లాపరిషత్తు.)

30-4-71 సా. 5 గంటలకు

సివిల్ సప్లయ్స్ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి, ఇర్రిగేషన్ మంత్రి శ్రీ రొండా నారపరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి గారలు పాల్గొందురు.

అధ్యక్షులు: శ్రీ టి. బాలకృష్ణయ్య ఎం. పి.

1-5-71 సా. 5 గంటలకు


బహుమతి ప్రదానం. ప్రఖ్యాత సినీతార కుమారి వాణిశ్రీ
ఆహ్వానింపబడివున్నారు.

ప్రతిరోజు నాటికల ప్రదర్శనం, లలిత సంగీతం, ఏకపాత్రాభినయాలు, భరతనాట్యాలు, బుర్రకథలు (నాజర్ దళం), ఆటల పోటీలు ఇత్యాదికార్యక్రమం వుండును.

వ్యవసాయ, పారిశ్రామిక ప్రదర్శనం ఏర్పాటుచేయబడినది.

బద్దెపూడి పేరారెడ్డి – అధ్యక్షులు, మరియు సభ్యులు
పంచాయతీసమితి—సూళ్లూరుపేట.

Fedders Lloyd



THE WORLD'S LARGEST SELLING
AIR CONDITIONERS

M/s. REDDY & REDDY
NELLORE—Phone 666.

# స్థిరాస్తి వేలము ప్రకటన

## కోట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు లిమిటెడ్, నం. L 1026 రు, కోట

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, కోటగ్రామములోని కోట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు తరుపున, స్పెషల్ ఆఫీసరువారివల్ల పొందబడిన అవార్డుల వసూలుగనిమిత్తము తనఖాయుంచబడిన యీ దిగువ నమోదుచేయబడిన బాకీదార్లయొక్క స్థిరాస్తిని కోట గ్రూపు సేలుఆఫీసరువారిచే యీ క్రిందచూపబడిన నిర్ణీత తేదులలోగాని లేక తిరిగి వాయిదా వేయబడు తేదులలోగాని, ఆయాకాలములందు, స్థలములందు బహిరంగముగా వేలమువేయబడి, మామూలు షరతులకులోబడి, యెక్కువ పాటదారునిపేర కొట్టివేయబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

| వ. నెం. | ఇ పి నెం. | బాకీదారుని పూర్తి పేరు & అడ్రసు | వేలముతేది, కాలము | స్థలము | బ్యాంకునకు చెల్లించవలసిన మొత్తము | వేలమువేయు స్థిరాస్తి వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1. | 194/68-69 | చేకుమర్ల రమణమ్మ w/o మునెయ్య తిమ్మానాయుడుపాళెం. | 26-4-71 మ. 3 గంటలకు | కోట రూరల్ బ్యాంకువద్ద | రూ. 2,061—48 పై + వడ్డీ ఖర్చులున్నూ | గూడూరు తాలూకా కోట బిట్ I గ్రామములోని—<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణము<br>142 971-1 య 0-42 టు<br>971-3 0-33<br>970-1 1-25<br>970-4 1-31<br>కుల్లు య 3-31 టు. |
| 2 | 142/67-68 | కోట పుల్లయ్య S/o శివరామయ్య కోట. | 27-4-71 మ. 1 గంటలకు | ,, | రూ. 2,827—87 పై + వడ్డీ ఖర్చులున్నూ. | గూడూరు తాలూకా, కోట గ్రామములోని నడిబిదిలోవతమరశ్రేణిలోయున్న పంచాయతీబోర్డు నెం. 243 రు గల లాదు పెంకుటిల్లున్నూ, ఖాళీస్థలము షుమారు 54 అంకణములున్ను అందులో కూడుకున్న యావదాస్తులతోటి. |
| 3 | 236/68-69 | మేనాటి వెంకటయ్య S/o రామయ్య వెంకనపాళెం | 27-4-71 మ. 3 గంటలకు | ,, | రూ. 4,210—25 పై + వడ్డీ ఖర్చులున్నూ, | గూడూరు తాలూకా, కోట మజరా వెంకనపాళెం గ్రామం—<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణము<br>272 1305 య 2—33 టు<br>1306 3—56 టు<br>కుల్లు య 5—89 టు |
| 4. | 58/67-68 | దేవిరెడ్డి రంగమ్మ w/o బలరామిరెడ్డి విశ్వనాథపుర అగ్రహారం | 28-4-71 మ. 1 గంటకు | ,, | రూ. 2,564—13 పై + వడ్డీ ఖర్చులున్నూ, | గూడూరు తాలూకా, కోట బిట్ II క్రొత్తపాళెం గ్రామం<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణము<br>261 331-1 య 1-34 టు<br>333-1 0-95<br>334-1 0-56<br>335-1 0-71<br>336-1 0-58<br>337-1 0-70<br>కుల్లు య 4-84 టలో సమిష్టిన య 2 00 టు<br>35 227ఎ2 య 3-66 టలో సమిష్టిన య 1-00 టు<br>108 323-1 య 1-31 టు<br>324-4 య 0-10 టు<br>కుల్లు య 1-41 టలో సమిష్టిన య 0-70½ టు<br>కుల్లు య 3-70½ టు |
| 5. | 274/68-69<br>275/68-69 | పుచ్చలపల్లి అనసూయమ్మ w/o జయ రామిరెడ్డి, ఐరుగుమల్లి. | 28-4-71 మ. 3 గంటలకు | ,, | రూ. 5,959—28 పై + వడ్డీ ఖర్చులున్నూ. | గూడూరు తాలూకా, కోట బిట్ I గ్రామములో—<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణం<br>193 788 య 3-03 టు<br>860-2 1-50 టు<br>859 2-80<br>కుల్లు య 7-33 టు |
| 6. | 278/68-69 | లింగారెడ్డి పట్టాభిరామిరెడ్డి s/o వెంకట సుబ్బారెడ్డి, ముత్యాలంబాక | 29-4-71 మ. 3 గంటలకు | వాకాడు పంచాయతి ఆఫీసువద్ద | రూ. 3,356—36 పై + వడ్డీ ఖర్చులున్నూ. | గూడూరు తాలూకా—<br>ముత్యాలంబాక గ్రామములోని<br>సర్వే నెం. విస్తీర్ణము<br>25-8 య 0-82 టు<br>20-బి1 0-74<br>27-బి1 2-03<br>50 సి 1-77<br>కుల్లు య 5-36 టు<br>వాకాడు గ్రామములోని<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణం<br>199 38-ఎ య 0-53 టు<br>37-సి 0-58 టు<br>కుల్లు య 1-11 టు |
| 7. | 145/67-68 | తిరుమూరు యశోదమ్మ w/o వెంకట రమణారెడ్డి, గంగనపాళెం | 30-4-71 మ. 3 గంటలకు | కోట రూరల్ బ్యాంకువద్ద | రూ 2629—75 పై + వడ్డీ ఖర్చులున్నూ. | గూడూరు తాలూకా, పులికొల్లు H/o తూపిలి గ్రామములోని:—<br>పట్టా నెం. సర్వే నెం. విస్తీర్ణము<br>27 12-1 య 0-14 టు<br>12-2 5-28<br>12-3 0-80<br>కుల్లు య 6-17 టు |

షరా: పూర్తివివరములకు బ్యాంకు స్పెషల్ ఆఫీసరువారిని బ్యాంకు పనిచేయుకాలమునందు సంప్రతించకోరడమైనది.

**P. SUNDARA RAMAIAH,**
Special Officer.
The Kota Co-operative Rural Bank Ltd., No. 1026. Kota.

KOTA
2-4-71.

